

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 29-07-2025 | సంపుటి - 24 | సంచిక - 84 | రూ : 4 | పేజీలు:




## హైదరాబాద్‌లో చిరుత సంచారం.. సీసీ కెమెరాల్లో దృశ్యాలు

- గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుత
- రోడ్డు దాటుతున్న దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తం
- బోన్లకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న చిరుత

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాకు చిక్కాయి. తారామతి వెనుక భాగం నుంచి మూసీ నది వైపు చిరుత వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయంపై అటవీశాఖ

తరువాయి 2లో

## రక్తం, నీళ్లు కలవవన్నారు.. మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?

### : అసదుద్దీన్ ఒవైసీ

- లోక్‌సభలో కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అసదుద్దీన్ ఒవైసీ
- పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ఎంఐఎం చీఫ్
- కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంపై మండిపాటు
- చైనా, పాక్‌తో పోలిస్తే మన సైనిక సామర్థ్యంపై ప్రశ్నలు

పాకిస్థాన్‌తో ఒకవైపు ఉద్రిక్తతలు కొనసాగిస్తూనే, మరోవైపు వారితో క్రికెట్ ఎలా ఆడతారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. "రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు" అని చెప్పిన ప్రభుత్వం, ఏ ప్రాతిపదికన వారితో క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతోందని ఆయన నిలదీశారు. సోమవారం లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరిగిన చర్చలో ఒవైసీ జోక్యం చేసుకుని, ప్రభుత్వ ద్వంద్వ వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు. పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులను ప్రశంసిస్తూనే, ప్రభుత్వ వ్యూహాత్మక విధానాల్లోని లోపాలను ఒవైసీ

తరువాయి 2లో





## భారత్-పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను

- ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు
- భారత్-పాక్ యుద్ధంలో జోక్యం చేసుకున్నానని మరోసారి ట్రంప్ వ్యాఖ్య
- నేను లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరిగేవన్న ట్రంప్
- యుద్ధం చేస్తే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని చెప్పానని వ్యాఖ్య

'ఆపరేషన్ సిందూర్' నిలిచిపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు పాత పాట పాడారు! భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు తాను సరైన సమయంలో జోక్యం చేసుకున్నానని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోతే రెండు దేశాలు ఈపాటికి యుద్ధం

తరువాయి 2లో

## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ : హరీశ్ రావు ఆగ్రహం

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి



2లో

## సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి ఉత్సవాలు..

2లో



## స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్
- బిఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

2లో

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలసి పనిచేస్తాం



- సింగపూర్ లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తదితరుల పర్యటన
- నైపుణ్యాభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం
- కీలక ప్రసంగం చేసిన నారా లోకేశ్

వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్

తరువాయి 2లో

# క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం

## సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్లో సీఎం చంద్రబాబు



- సింగపూర్ లో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును సందర్శించిన చంద్రబాబు బృందం
- చంద్రబాబు వెంటే బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మంత్రులు, అధికారులు

క్రీడలతోనూ పర్యాటకవాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని...అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతో పాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని అన్నారు. సోమవారం నాడు సింగపూర్ పర్యటనలో రెండో రోజున సీఎం చంద్రబాబు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతో పాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్య కలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో తాము పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2 నుంచి 3 శాతానికి పెంచామని,

తరువాయి 2లో

## భారత్‌పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ ఉండేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి ఆయన స్కాట్లాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా తాను ఆరు యుద్ధాలను నివారించానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల కాల్పుల విరమణలు కొనసాగుతున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. "నేనే లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరుగుతుండేవి. ఇందులో భారత్‌పాకిస్థాన్ అతి పెద్దది. ఎందుకంటే ఈ రెండు అణ్వస్త్ర దేశాలు. ఒకవేళ అణ్వస్త్రాలు ప్రయోగిస్తే యుద్ధం విస్తరించడం, అణుధూళి వ్యాప్తి వంటి ఘోర పరిస్థితులు ఉండేవి. భారత్, పాక్ దేశాలకు చెందిన నేతలు నాకు బాగా తెలుసు. యుద్ధం చేసుకోవాలనుకుంటే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని స్పష్టం చేశాను" అని పునరుద్ఘాటించారు. భారత్‌పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ ఇదివరకే పలుమార్లు వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో చిరుత సంచారం..

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు గోల్కొండ పోలీసులకు సమాచారం అందించారు. గత కొన్ని రోజులుగా మంచిరేవుల, నార్సింగి ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు సమాచారం. గ్రేహౌండ్స్ ప్రాంతంలో అధికారులు నాలుగు బోన్లు, ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, ఆ చిరుతపులి బోన్లకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రస్తుతం ఇబ్రహీంబాగ్ ప్రాంతంలో సంచరిస్తూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైంది.

## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ: హరీశ్ రావు ఆగ్రహం

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి ఉత్సవాలు..

బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) శీనానాయక్ వెల్లడించారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 29న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని సెప్టెంబర్ 22న బాలా త్రిపుర సుందరిగా, 23న గాయత్రీ దేవి, 24 అన్నపూర్ణ దేవి సెప్టెంబర్ 25న కాత్యాయని దేవి, 26న మహాలక్ష్మి అలంకారం, 27న లలితా త్రిపుర సుందరి, 28న మహా చండీ దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవిగా అలంకరిస్తారని స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కృష్ణా నదిలో హంసవాహక తెప్పోత్సవం నిర్వహిస్తామని ఈవో శీనానాయక్ వివరించారు.

## యెమెన్ కీలక నిర్ణయం.. భారతీయ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు!



యెమెన్: యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ కు భారీ ఊరట లభించింది. ఆమె ఉరిశిక్షను రద్దు చేసేందుకు యెమెన్ అధికారులు నిర్ణయించారు. సోమవారం అర్ధరాత్రి ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. అయితే భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నిర్ణయానికి ముందు యెమెన్ రాజధాని సనాలో అత్యున్నత సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉత్తర యెమెన్ అధికారులు, అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు పాల్గొన్నట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దుకోసం భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్‌లోని సూఫీ ముఖ్య పండితుడు అయిన షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ ఒక బృందాన్ని చర్చల కోసం నియమించారు. మరోవైపు అబుబాకర్ ముస్లియార్ ఉత్తర యెమెన్ ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం జరిపారు. దీంతో చర్చలు ఫలించడంతో ఆమె ఉరిశిక్ష రద్దుకు యెమెన్ అంగీకరించినట్లు ముఫ్తీ కార్యాలయం తెలిపింది. అబుబాకర్ ప్రకటనను యెమెన్‌లోని యాక్షన్ కౌన్సిల్ ఫర్ తలాల్ మహదీస్ జస్టిస్ ప్రతినిధి సర్హాన్ షంశాన్ అల్ విశ్వాబి ఈ ప్రకటనను ధ్రువీకరించారు. మత పండితుల బలమైన చొరవతోనే నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు అయినట్లు పేర్కొన్నారు. అయితే ఆమె విడుదలపై అతను స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిమిష ప్రియ జైలు నుంచి విడుదల కావడమా లేదా జీవితఖైదు పడే అవకాశం ఉందా అనేది తెలియదన్నారు. అయితే మరణించిన యెమెన్ పౌరుడు తలాల్ అబ్దో మహదీ కుటుంబ సభ్యులతో చర్చల అనంతరం తదుపరి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. యెమెన్ జాతీయుడి హత్యకేసులో నిమిషకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ పలుమార్లు కోరడంతో జులై 16న అమలు కావాల్సిన మరణశిక్షను వాయిదా పడింది. అప్పటి నుంచి యెమెన్ అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది.

# క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)



అలాగే ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్ షిప్స్, నేషనల్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్ 1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సలు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**12వ ఏట నుంచే క్రీడల్లో శిక్షణ**

ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ లో హైపెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలిసి పనిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

**ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్**

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

* **సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు**

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. NTUలో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, SUSSలో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టిసారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

* **పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం**

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమవిద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి SMU, SUTDలతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

* **నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు**

సింగపూర్‌లోని స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

# స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

హైదరాబాద్, జూలై 28: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## రక్తం, నీళ్లు కలవవన్నారు.. మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?

ఎత్తిచూపారు. పాక్‌తో వాణిజ్య సంబంధాలు, సరిహద్దు రాకపోకలు నిలిపివేసినప్పుడు, క్రీడా, సాంస్కృతిక సంబంధాలను కూడా ఎందుకు రద్దు చేయరని ఆయన ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరి, ఉగ్రవాదంపై దేశం తీసుకుంటున్న సీరియస్ వైఖరిని బలహీనపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశ సార్వభౌమత్వంపైనా ఒవైసీ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. "వైట్ హౌస్‌లో కూర్చున్న ఓ శ్వేతజాతీయుడు కాల్పుల విరమణ గురించి ప్రకటిస్తాడు. ఇదేనా మీ జాతీయవాదం?" అంటూ అమెరికా అధ్యక్షుడి ప్రకటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం ఒక సార్వభౌమ దేశమని, మన వ్యూహాత్మక నిర్ణయాలను బయటి శక్తులు నిర్దేశించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. రక్షణ రంగ సన్నద్ధతపై కూడా ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఫైటర్ జెట్ల కోసం ఫ్రాన్స్ సోర్స్ కోడ్‌లను ఇవ్వడానికి నిరాకరించిందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మనకు 42 స్క్వాడ్రన్లు మంజూరైతే కేవలం 29 మాత్రమే పనిచేస్తున్నాయని, పాకిస్థాన్‌కు 25 స్క్వాడ్రన్లు ఉండగా, చైనా వద్ద 50కి పైగా స్క్వాడ్రన్లు, అత్యాధునిక జలాంతర్గాములు ఉన్నాయని గుర్తుచేశారు. పాకిస్థాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేసిందా అనే విషయంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని, దీనిపై దౌత్యపరంగా ఎందుకు నిరసన తెలపలేదని నిలదీశారు.

## మహిళలకు ఉచిత బస్సు.. జిల్లా సరిహద్దులు దాటి వర్తింపజేసే యోచన: ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ

వెంకటగిరి: ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం జిల్లా సరిహద్దులు దాటి వర్తింపజేసే అవకాశముందని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఆర్టీసీ ఎండీ పర్యటించారు. స్థానిక బస్టాండ్, డిపో కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందన్నారు. ఆర్టీసీ పరంగా ఎలాంటి లోపాలు లేకుండా ఉండేందుకు జోన్ల వారీగా సమీక్ష జరిపామని తెలిపారు. పల్లె వెలుగుతో పాటు ఎక్స్‌ప్రెస్‌ల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. దీనికి సంబంధించిన అన్ని అంశాలపై ప్రతి నెలా సీఎం సమీక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయని.. మరో 600 బస్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లకు కొత్తగా రంగులు వేస్తున్నామని.. ప్రయాణికులకు కుర్చీలు, ఫ్యాన్ల ఏర్పాటు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

*** భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సోమవారం భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీ తో పాటు అధికారులు , సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన మొక్కలు నాటి సందేశం ఇచ్చిన మొక్కల రాజశేఖర్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం హనుమాన్ ఆలయం ప్రాంగణంలో మొక్కలను నాటి ప్రకృతి పరిరక్షణకు నాంది పలికారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు మొక్కల రాజశేఖర్, నైనిక రజువా పాల్గొన్నారు. వారు ఆలయ పరిసరాలను హరితవనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మొక్కను నాటారు. "ప్రకృతి అంటే మన జీవిత శ్వాస. మొక్కలు నాటితే భవిష్యత్తు ఉజ్వలమవుతుంది," అని వారు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల మధ్య మన భూమిని రక్షించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటాలన్న సందేశాన్ని వారు అందించారు.

## ప్రజావాణిలో స్పందన లేక జిహెచ్ఎంసికి ఫిర్యాదు

*** జై జవాన్ కాలనీలో ప్రభుత్వ షట్టర్లపై అసెస్‌మెంట్ చేసిన అధికారులపై చర్యల వివరాలు కోరుతూ ఫిర్యాదు**




ప్రజాస్ఫూర్తి , కాప్రా :జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలోని జై జవాన్ కాలనీలో ఉన్న పది ప్రభుత్వ షట్టర్లకు సంబంధించి టాక్స్ అసెస్‌మెంట్ చేసిన అధికారులపై తీసుకున్న చర్యల వివరాలను కోరుతూ తాడూరి గగన్ కుమార్ జిహెచ్ఎంసి కమిషనర్ కి విన్నవించారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదిన కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. అంతకుముందు, గత నెల 20న లెటర్ నం: 37/RTI/EO/GHMC/2025 ఆధారంగా ఎస్టేట్ ఆఫీసర్ నుంచి వచ్చిన సమాచారం ప్రతిని ప్రస్తావిస్తూ, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. అయితే ఇప్పటికీ ఆ విషయంపై స్పందన లేకపోవడంతో, తగిన చర్యలు తీసుకొని సమాచారం అందజేయాలని తాడూరి గగన్ కుమార్ జిహెచ్ఎంసి కమిషనర్ కి ఫిర్యాదు చేశారు

## హిల్ టాప్ కాలనీలో సొంత నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకులు ప్రారంభం




మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో ఇది సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో కాలనీవాసులు పెద్ద కొంతకాలంగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పవర్ బోరు నీటి స్టోరేజీ కోసం ఐదు వాటర్ ట్యాంకులను ఇటీవల నిర్మించారు నిర్మించిన వాటర్ ట్యాంకులను సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముల వారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరిలో దశాబ్ద కాలంగా నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, భైరు అనిల్, ప్రేమ్ కుమార్, అశోక్ యాదవ్ తదితరులున్నారు

## భద్రాద్రి డిఇఓ కు ఘన సన్మానం...



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మండల స్థాయి టీచర్ సెంటర్ క్లాస్ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తరగతులను సోమవారం (పరిశీలించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి వలె నూతన విద్యాపర అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకునే ప్రయత్నం కొనసాగించాలని కోరారు. టీచింగ్ సెంటర్ తరగతుల మూలంగా అనేక నూతన విద్యా అంశాలను నేర్చుకోవచ్చని తెలిపారు. ఇలాంటి విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఇఓ వెంకటేశ్వర చారి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న దృష్ట్యా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఇఓ ను ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో చేరిన ప్రతివారికి ఉద్యోగ విరమణ సర్వసాధారణనీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా చారి , ప్రతి విద్యాకార్యక్రమాన్ని నిర్వహించే ప్రయత్నం చేశారని, తప్పనిసరి పరిస్థితుల్లో డీఇవో గా చేరి తన విధులను నిర్వహించే ప్రయత్నం చేశారని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొన్నారు. అన్ని రంగాలను ప్రభావితం చేసేదే విద్యారంగనీ, కావున విద్యారంగంలో విధులు నిర్వర్తించే ప్రతి వారు విలువలు గల విద్యా వ్యాప్తికై కృషి చేయాలన్నారు. విద్యార్థుల సంక్షేమం నిమిత్తం అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ తరగతుల్లో మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, స్కూలు కాంప్లెక్స్ హెచ్ఎం లు, సిఆర్పిలు, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న పిల్లలలో.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

*** సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్**

మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : . చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలన్నారు. 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, X రే సేవలు అందించాలన్నారు. ఈడీడీ కేసులను ఫాలోఅప్ చేయాలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్



థియేటర్లను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే అభియా కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉమాగౌరీ, సంబంధిత మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*** ప్రజావాణిలో పలు సమస్యలపై ఫిర్యాదులు**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెలువెత్తాయి. కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో తొమ్మిది ఫిర్యాదులు అందగా వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు సూచనలు జారీ చేశారు. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నల్ల పోచమ్మ తల్లీ ఆలయం వెనకాల ఉన్న సర్వే నంబర్ 155 లో 3500 గజాల ప్రభుత్వ స్థలంలో గత కొన్ని రోజుల నుంచి అక్రమణకు గురవుతుందని , జీహెచ్ఎంసీ ప్రహరీ గోడ ఉన్నప్పటికి స్థానికులు కొంత మంది ఇట్టి స్థలంలో మట్టి నింపి కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని డీసీ మల్లారెడ్డి దృష్టికి తీసుకోచ్చారు. జీహెచ్ఎంసీ వారు కట్టిన ప్రహరీ కూలగొట్టి షట్టర్లు నిర్మించుటకు ప్రయత్నాలు జరుగుచున్న దరిమిలా ఈవిషయం పై విచారణ జరిపి చర్యలు తీసుకొని పై 3500 చదరపు గజముల స్థలాన్ని కాపాడాలన్నారు. దీంతో పాటుగా ధోభిఘాట్, స్టార్ లైట్ అపార్టుమెంట్ మధ్యలో 20 బస్తీల గుండా బఫర్ జోన్ ప్రభుత్వ ఖాళీ స్థలంలో అక్రమణలు జరుగుతున్నాయని, వెంటనే ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు తెలిపారు. 20 బస్తీల గుండా పారుతున్న పెద్ద నాలా ప్రక్కన ఉన్న సుమారు 23 గుంటల బఫర్ జోన్ ప్రభుత్వ ఖాళీ స్థలం లో వెలసిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకొని స్థలాన్ని కాపాడాలన్నారు. దీంతో స్పందించిన డీసీ మల్లారెడ్డి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించుకునేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ హెచ్ బి కాలనీలో వైభవంగా బోనాల ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి ,కాప్రా :ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మీర్పేట్ హెచ్ బి కాలనీలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉమా మహేశ్వర్ రావు చిన్న ఆధ్వర్యంలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజలతో కలిసి ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, తెలుగు సంప్రదాయాల ప్రాధాన్యతను వెల్లడిస్తూ మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో డివిజన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్ ముదిరాజ్, నెమలి అనిల్, అనిల్ గుప్తా, జెమిని, మల్లేష్, ఉదయ్ కిరణ్, రాజు తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు ఉన్నారు.

## కల్తీ కళ్ళు బాధితులను పరామర్శించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఇటీవల కల్తీ కల్లు తాగి 12 మంది పైగా ప్రాణాలు పోయాయి. 50 మందికి పైగా ప్రాణాపాయ స్థితిలో క్రియాటిన్ లెవెల్స్ పెరిగి కిడ్నీలు దెబ్బతిని నిమ్స్ , గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసింది, హైదర్ నగర్ డివిజన్ చెందిన కల్తీకల్లు బాధితురాలు అంగన్వాడీ స్కూల్లో ఆయాగా పనిచేస్తున్న ప్రమీల కిమ్స్ లో చికిత్స పొందుతున్నారు, అయితే క్రియాటిన్ లెవెల్స్ కంట్రోల్ కాకపోవడంతో చికిత్స నిమిత్తం నిమ్స్ నుంచి గాంధీ హాస్పిటల్ కి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమీల నీ హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ గాంధీ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు., ఈ సందర్భంగా ఆయన అక్కడ పర్యవేక్షిస్తున్నటువంటి డాక్టర్లతో మాట్లాడి ప్రమీల ఆరోగ్య విషయం గురించి వివరాలు తెలుసుకున్నారు, ప్రమీల నెమ్మది నెమ్మదిగా కోలుకుంటున్నారని త్వరలో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని ఆశ బావం వ్యక్తం చేశారు. ఇంత జరిగిన డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ కనీసం బాధితులని పరామర్శించి ఆదుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు ,ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, రాము, మహమ్మద్ రషీద్, విష్ణు ,షకీల్ తదితరులు పాల్గొన్నారు

## కర్కనాగరాజును అభినందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్కనాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించి నా నియోజకవర్గం లో ఉంటున్న వ్యక్తి కి అవార్డు రావడం ఎంతో అభినందనీయం అని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.







# సెయింట్ మేరీస్ పాఠశాల ఆధ్వర్యంలో వన్డే కిసాన్

* **విద్యార్థుల ఆకర్షణీయ భాగస్వామ్యం**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామంలో సోమవారం సెయింట్ మేరీస్ పాఠశాల సిస్టర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన వన్డే కిసాన్ కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సాగు పట్ల అవగాహన పెంపొందించేలా కార్యక్రమం సాగింది. ఆ ప్రాంత రైతు శీను పొలాన్ని సందర్శించిన విద్యార్థులు, నాగలి దున్నడం, నాట్లు వేయడం వంటి వ్యవసాయ కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా గ్రామీణ జీవన విధానం, రైతుల కష్టనష్టాల పట్ల బహుళ అవగాహన ఏర్పడినట్లు కనిపించింది. విద్యార్థులు మట్టి మనుషుల్లా వ్యవహరించిన తీరు స్థానికులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా చర్చ్ సెక్రటరీ రత్నాకరరావు , వారి బృందం చేసిన సహకారం కీలకంగా నిలిచింది. సెయింట్ మేరీస్ పాఠశాల యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.ఇంకా విద్యార్థులు చాతకొండ సమీపంలోని జామాయిల్ నర్సరీను సందర్శించి, జామాయిల్ మొక్కల ఆరోగ్యపరమైన , వాణిజ్యపరమైన ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల గౌరవం, వ్యవసాయంపై అభిమానాన్ని పెంపొందించడమే కాక, సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగింది.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని 'స్ఫూర్తిదాయకం'గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల VIP దర్శనాలపై వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు



తిరుమలలో VIP దర్శనాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సం చలన వ్యాఖ్యలు చేసారు. నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వెంకయ్య నాయుడు అనంతరం మీడియాతో మాట్లాడుతూ... శ్రీవారిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. అయితే వీఐపీలు ఏడాదికి ఒక్కసారి మాత్రమే శ్రీవారి దర్శనానికి రావాలని సూచన చేసారు. తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకునేందుకు చాలా దూర ప్రాంతాల నుంచి సామాన్య భక్తులు వస్తారని, వీఐపీ దర్శనాల పేరుతో వారి క్యూలైన్స్ ఆపివేయడం వల్ల ఇబ్బం దులు ఎదుర్కొంటారని అన్నారు. ఎలాగో సౌలభ్యం ఉంది కదా అని ప్రతి నెలా వచ్చి ఇబ్బందులు సృష్టించే కంటే ఏడాదిలో ఒక్కసారి వచ్చినా శ్రీవారి కరుణాకటాక్షాలు అలాగే ఉంటా యని అన్నారు. తిరుమ లకు వచ్చే ప్రజా ప్రతినిధులు, సెలెబ్రేటీస్ హుందాగా వ్యవహరించాలని వెంకయ్యనా యుడు కోరారు.



## చుంచుపల్లి తండాలో ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ

ప్రజా స్ఫూర్తి , భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి తండాలో లంబాడిల సంప్రదాయ పండుగ అయిన తీజ్ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. తీజ్ పండుగ సందర్భంగా గిరిజన మహిళలు తొమ్మిది రోజుల పాటు పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా జరిపారు. గోధుమలను నానబెట్టి, స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టలలో నారును వేసి, ప్రతిరోజూ పెళ్లికాని యువతులు రెండు పూటలా వాగునీటితో నమన సమర్పించుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమయంలో లయబద్ధంగా పాటలు పాడుతూ, గిరిజన నృత్యాలు చేశారు. ప్రకృతికి ప్రేమతో అంకితమైన ఈ పండుగ, సమష్టిగా జరిపే భక్తి, బంధాల సంబురంగా నిలిచింది. తీజ్ పండుగ యొక్క 9వ రోజు, సోమవారం, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పందిరిని తొలగించి, తీజ్ బుట్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ బుట్టలను యువతులు తమ అన్నదమ్ముల తలపాగల్లో ఉంచడం, వారికోసం సోదరులు ఆశీర్వాదాలు ఇవ్వడం విశేషంగా సాగింది. తీజ్ బుట్టలు తీసుకువచ్చిన సోదరీమణుల కాళ్లు కడిగి, వారిని గౌరవించడం ద్వారా బంధాల ఘనతను చాటారు. వాటంతటితో కాకుండా, డప్పు వాయిద్యాల నాదంతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహంగా సాగింది. చివరగా తీజ్ బుట్టలను సమీప వాగులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, లక్ష్మీబాయి, మాజీ సర్పంచ్ మలోత్ ధనలక్ష్మి, రాజా, హీరోలాల్, జయరాం, జమ్మిబాయి, శారద తదితరులు పాల్గొన్నారు.

## అసలే కొత్త "గుంతల"గూడెం... ఇప్పుడు చీకటి అధికారం..!



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉన్న విజయవాడ జాతీయ రహదారి రామవరం గోధుమ వాగు వంతెన వద్ద వాహనదారులకు 'నరక ప్రయాణం' గమనించదగిన సమస్యగా మారింది. వంతెనపై ఏర్పడిన భారీ గుంతల తో వాహనదారులు నిత్యం తిప్పలు తప్పడం లేదు.ఈ సమస్యను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించినా, తూతూ మంత్రంగా సిమెంట్ కంకర తో పూడ్చి చేతులు దులుపుకున్నారు. రాత్రివేళ.ఈ వంతెనపై వెలుగులే లేని పరిస్థితి, చీకటిలో గుంతలు మరింత ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నాయి. అధికారులు బారికేడ్లు పెట్టి చేతులు దులిపినప్పటికీ, వాటిని గుర్తించని వాహనదారులు ప్రమాదానికి లోనవుతున్నారు.గుంతలు పూడ్చడం ఎలా తాత్కాలికంగా? జాతీయ రహదారిపై దీపాలే లేనట్టేనా? ప్రమాదం జరిగాకే స్పందించాలా? కొత్తగూడెం"కు 'గుంతలగూడెం' అనే కొత్త పేరు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది," అంటూ వాహనదారులు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.



## ఏపీ గవర్నర్‌ను కలిసిన మాజీ సీఎం జగన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఏపీ గవర్నర్ ను కలిశారు. కొద్దిసేపటి క్రితం తన సతీమణి భారతితో కలిసి అమరావతిలోని రాజ్‌భవన్ కు చేరుకున్న జగన్.. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల అస్వస్థతకు గురైన గవర్నర్‌ను జగన్ దంపతులు పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ముఖ్యంగా వైసీపీ నేతలపై వస్తున్న లిక్కర్ కుంభకోణం ఆరోపణలపై పలు కీలక డాక్యుమెంట్లను జగన్ గవర్నర్ కు సమర్పించారు. ఈ కేసులో ఇటీవల సిట్ అధికారులు భారతి సిమెంట్స్ లో సోదాలు జరిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాష్ట్రంలో ప్రస్తుతం శాంతిభద్రతలపై జగన్ గవర్నర్‌తో చర్చించారని సమాచారం.

## ఏపీ ఇంకా పోలవరం.. బనకచర్ల ప్రాజెక్టు పనులు చేపట్టలేదు: కేంద్రం



దిల్లీ: పోలవరంబనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



## గతంలో ఎన్నడూ చూడని సంస్థలు ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయి

విశాఖపట్నం: గతంలో ఎప్పుడూ చూడని సంస్థలు ఇప్పుడు విశాఖ వైపు చూస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. విశాఖ పట్నం ఇప్పుడో గొప్ప ఐటీ హబ్ అని చెప్పారు. నగరంలోని కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. అంతకుముందు అధికారులతో వివిధ అంశాలపై ఆయన చర్చించారు. ''విశాఖ మెట్రో కోసం భూ సమీ కరణ అంశంపై చర్చించాం. పంచ గ్రామాల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జీవో నంబర్ 296 సమస్యను నెలలో పరిష్కరిస్తాం. పదవిలో ఉన్నప్పుడు పనులు చేయలేని వారు.. ఇప్పుడు పనికిమాలిన కబుర్లు చెబుతున్నారు. విశాఖ బీచ్ వెంబడి సీఆర్‌జడ్ సమస్యలపైనా దృష్టి సారించాం. తరతరాల నుంచి వచ్చిన భూ సమస్యలు పరిష్కరిస్తాం. భూములు ఇచ్చిన నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం'' అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## జెనివిస్ రెమిడీస్ 'జెనరిక్ మెడిసన్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా సినీహీరో సుమన్

* **నగరంలో యూసఫ్‌గూడ వేదికగా మొట్టమొదటి జెనివిస్ రెమిడీస్ జెనెరిక్ స్టోర్ ప్రారంభం.**
* **ప్రజలకు అందుబాటులో తక్కువ ధరకే మెడిసిన్.**
* **సినీ, టీవీ టెక్నీషియన్లకు మరిన్ని రాయితీలు**



హైదరాబాద్ జులై28 (ప్రజా స్ఫూర్తి ): ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రజలకు తక్కువ ధరలకు మెరుగైన ఔషధాలను అందించేందుకు జెనరిక్ మెడిసిన్లు అమూల్యమైన అవకాశంగా నిలుస్తున్నాయి. , అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండేలా వారికి అనువైన ధరలకే దొరకడం శుభ సూచికమని సీనియర్ నటుడు సుమన్ తెలిపారు. తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు అందించేందుకు జెనరిక్ మెడిసిన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడి, తాను బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నందుకు గర్వంగా ఉందని అన్నారు సినీ నటుడు సుమన్.జెనివిస్ రెమిడీస్ స్టోర్ను యూసఫ్గూడలో ఘనంగా ప్రారంభించారు. ఈ జెనివిస్ రెమిడీస్ మెడికల్ స్టోర్ హైదరాబాద్తో పాటు తెలంగాణాలో మొట్టమొదటి బ్రాంచ్ కావడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ గారి ఆరోగ్య ప్రణాళికల ప్రకారం ప్రజలందరికీ నాణ్యమైన మెడిసిన్ను తక్కువ ధరల్లో అందించాలన్న సంకల్పంతో ఈ జెనరిక్ మెడిసిన్ స్టోర్లు ప్రారంభమవుతున్నాయి. ముఖ్యంగా మధ్య తరగతి, నిరుపేదలకు ఇవి ఎంతో ఉపయుక్తంగా మారతాయి. వారు ఆరోగ్య భారం నుండి బయటపడే అవకాశం ఉంటుంది," అని తెలిపారు.తన ప్రత్యేక అభ్యర్థన మేరకు, సినీ పరిశ్రమలో పనిచేసే టెక్నీషియన్లు, టీ.వీ రంగ కార్మికులకు అదనపు రాయితీలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఇలాంటి ప్రజాసేవాధారిత బ్రాంచ్లను హైదరాబాద్తో పాటు తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్లో కలిపి మొత్తం వెయ్యి బ్రాంచ్లు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ప్రజల ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణా & ఏపీ స్టేట్ హెడ్ మహేష్ సిల్వేరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మొదటి చైర్మన్ బి.ఎస్.రాములు, నిర్వాహకులు మహేష్ సిల్వేరి, వివేకుమార్, సంతోష్ షెడ్గితో పాటుగా శ్రీకాంత్ వద్నాలా, వంశీ తిలక్, డాక్టర్ పి.పాండురంగయ్య, సిహెచ్ సురేష్, డాక్టర్ సిహెచ్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తన గొయ్యి తనే తవ్వుకున్నారు: హోంమంత్రి సంచలన వ్యాఖ్యలు



మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. గతంలో అధికార దుర్వినియోగం చేసి జగన్ తన గొయ్యి తనే తవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకువీడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తాను ఓట్లు అడిగేందుకు రాలేదని, ఆకువీడు ప్రజలకు ఏం కావాల్లో అడిగేందుకు వచ్చానని తెలిపారు. తన పర్యటనకు చెట్లు కొట్టాల్సిన పని లేదని, షాపులు కట్టక్కర్లేదని, పరదాలు అసలు అవసరం లేదని అనిత సెటైర్లు వేశారు. తన అజెండా అభివృద్ధి, సంక్షేమని, పగలు ప్రతీకారాలు కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని హోంమంత్రి అనిత విమర్శించారు.

# సీఎం వద్దే విద్యాశాఖ ఉన్నా అలాంటి ఘటనలు జరగడమేంటి?

**: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

హైదరాబాద్: ప్రతివారం ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని.. విద్యాశాఖ సీఎం వద్దే ఉన్నా ఇలాంటి ఘటనలు జరగడమేంటని భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై వస్తున్న వార్తలు కొన్నే ఉన్నాయని, బయటకు రాని సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని చెప్పింది. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే చెప్పింది కానీ.. ఎక్కడా



మూసివేసిన దాఖలాలు లేవు. మద్యం అమ్మకాల ద్వారానే ఆదాయం సమకూర్చుకోవాలనే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించింది.. ఈ ప్రభుత్వం దాన్నే కొనసాగిస్తోంది. గతం కంటే మూడు రెట్లు పెంచింది. మద్యం మత్తులో ప్రజలను ఉంచి 6 గ్యారంటీలను మర్చిపోయేలా చేయాలని చూస్తోంది. ఏ శాఖలో చూసినా అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. కురుస్తున్న వర్షాలకు జీహెచ్ఎంసీ పరిధిలో మోకాలు లోతు నీళ్లు నిలుస్తున్నాయి. పరిస్థితి మారట్లేదు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొంటున్నారు.. కానీ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడే లేరు. పరిపాలన చేతకాకుంటే దిగిపోండి" అని ప్రభాకర్ అన్నారు.

## తెలంగాణ కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు..

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం ముగిసింది. స్థానిక సంస్థలు అలాగే, విద్య, ఉద్యోగాల కల్పనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులకు వెంటనే చట్ట బద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్రపతిని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించారు. నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుదీర్ఘంగా చర్చించింది. స్థానిక సంస్థలతో పాటు విద్య,



ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో శాసనసభలో ఆమోదించిన రెండు బిల్లులు గవర్నర్ గారి ద్వారా రాష్ట్రపతికి పంపించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు విధించిన గడువు సమీపిస్తుండగా, ప్రస్తుతం బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ నేపథ్యంలో... ఆగస్టు 5, 6, 7 తేదీల్లో నేరుగా కలిసి విజ్ఞప్తి చేయడానికి వీలుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్‌మెంట్ కోరాలని కేబినెట్ నిర్ణయించింది.

## ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారు

**: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్: నెక్లెస్ రోడ్డులోని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి స్మారకం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు నేతలు నివాళి అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని చెప్పారు. కేంద్రం ఆయనకు భారతరత్న ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌కు మెట్రో జైపాల్‌రెడ్డి కృషి వల్లే వచ్చిందని చెప్పారు. దేశం మొత్తం మీద




నిజాయతీగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన్ను తెలంగాణ మరువదని చెప్పారు.



## తెలంగాణ వాహనదారులకు అలర్ట్.. వాటి సర్వీస్ ఛార్జీలు పెంపు

తెలంగాణలో పలురకాల రవాణా సర్వీసు ఛార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణాశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్ సైట్ లో ఉంచారు. ఫైనాన్స్ పై వెహికల్స్ తీసుకున్న వారికి హైపొథెకేషన్ ఫీజును రూ.2,135 నుంచి ఏకంగా రూ.3,135కు పెంచేశారు. లెర్నర్స్ లైసెన్సు, డ్రైవింగ్ టెస్ట్ ఫీజుల ఛార్జీలు రూ.335 నుంచి రూ.440కి పెంచారు. టూవీలర్, కారు లెర్నర్స్ లైసెన్స్ ఫీజు రూ.450 నుంచి రూ.585కు పెంచారు. గతంలో డ్రైవింగ్ టెస్టుకు రూ.1035 వసూలు చేస్తే.. ప్రస్తుతం దానిని రూ.1135కు పెంచారు. వెహికల్ యాజమాన్య బదిలీ ఫీజు రూ.935 నుంచి రూ.1805కు పెంచేశారు. ఆటో రిక్షా డ్రైవింగ్ టెస్ట్ ఫీజును రూ.800 నుంచి రూ.900గా ఫిక్స్ చేశారు. వాహనాల ఆర్సీల కాలపరిమితి, నేషనల్ పర్మిట్ల ఫీజుల్ని కూడా పెంచడంతో.. వాహనదారులకు షాక్ తగిలినట్లయింది.

## బీసీ నాయకులకు మంత్రి పొన్నం కీలక పిలుపు

బీజేపీలోని బీసీ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపునిచ్చారు. సోమవారం కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు అందరూ బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలని కోరారు. ఇదే అంశంపై ఆగష్టు 5, 6, 7వ తేదీల్లో ఢిల్లీలో నిరసన తెలపాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం.. తమతో కలిసి రావాలని



పిలుపునిచ్చారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా రాష్ట్రంలో కులగణన చేశామని అన్నారు. ఎన్నికలు ఆలస్యం అయితే.. స్థానిక సంస్థల నిధులకు చాలా ఇబ్బంది అవుతుందని చెప్పారు. కాగా, ఢిల్లీ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలవనున్నారు. అంతేగాకుండా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమి మద్దతు కూడా కోరనున్నారు.

## డిప్యూటీ సూపరిండెంట్‌పై కేసు నమోదు

నిమ్స్ డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీ భాస్కర్ పై కేసు నమోదు అయింది. రాజమండ్రికి చెందిన మరో వైద్యుడిని స్థలం వివాదంలో మోసం లక్ష్మీ భాస్కర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. స్థలం పేరుతో రూ.50 లక్షలు కాజేసినట్లు నిర్ధారించారు. అయితే దీనిపై గత ఏప్రిల్‌లో బంజారాహిల్స్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో సోమవారం బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీ భాస్కర్‌పై గతంలోనూ ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తనకు గత ప్రభుత్వ రాజకీయ నేతల పలుకుబడి ఉందని.. వారి అండతోనే తమను మోసం చేశారని బాధితులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లక్ష్మీ భాస్కర్‌తో పాటు ఆమెకు సహకరించిన మరికొందరిపైనా బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.




## ఎంబీబీఎస్ స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కౌన్సిలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్ లో చేర్చాలని ఉత్తర్వులు ఇచ్చింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. కాగా జులై 15న విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్ పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. నోటిఫికేషన్ లోని రూల్ 3 లో ఏళ్ల




చదువు/నివాస నింబంధనపై అభ్యతరాలు వ్యక్తం చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగొద్దు..
# ఏజీ సుదర్శన్ రెడ్డికి మంత్రి దామోదర విజ్ఞప్తి

ఏజీ సుదర్శన్ రెడ్డితో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశం ముగిసింది. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా కోర్టులో వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో వాదనల కోసం, అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని సూచించారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా, స్థానికులకే



మెడికల్ సీట్లు దక్కేలా గతేడాది ప్రభుత్వం జీవో 33 తీసుకొచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు తెలంగాణ స్థానిక కోటాలో తమకు కూడా సీట్లు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కొనసాగుతున్న వాదనలు, ఈ నెల 5న సుప్రీంకోర్టులో విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలోనే ఏజీని కలిసి, స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని మంత్రి కోరారు.




## హైడ్రాకు రూ. 25 కోట్లు కేటాయించిన సర్కార్

హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 25 కోట్లు కేటాయించింది. ఈ నిధులు హైదరాబాద్ మహానగర ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులు, కుంటలు, నీటి వనరుల పరిరక్షణ, వరదల నిర్వహణ, నగర విపత్తు నిర్వహణ కార్యకలాపాల కోసం ఉపయోగించనున్నారు. ఈమేరకు హైడ్రా కమిషనర్ కు GHMC కమిషనర్ ఇలంబర్తి పేరిట ఉత్తర్వులు విడుదల అయ్యాయి.

## ఢిల్లీకి వస్తాం.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు గగనమే : మాజీ మంత్రి కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలో సీఎం నానా హంగామా చేశారు.. ఈ రోజు కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై ఏం తేలుస్తారు? అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూడా కులగణనకు ఒప్పుకుందని, దీంతో చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు వస్తాయనే వాతావరణం ఏర్పడిందని అన్నారు. అయితే, చట్టసభల్లో రిజర్వేషన్లు దేవుడెరుగు ఇపుడు రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావడం గగనమవుతోందని తెలిపారు. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్‌కు మోక్షం లభించలేదు.. ఢిల్లీలో రాష్ట్రపతి దగ్గర బుక్ బిల్లులు ఏమయ్యాయో తెలియదన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్, బీజేపీలది వగల ప్రేమే అని తేలిపోయిందని విమర్శించారు. బీసీ ఓట్ల కోసమే ఆ రెండు పార్టీలు డ్రామా




ఆడుతున్నాయని విమర్శించారు. తొమ్మిదో షెడ్యూల్లో పెడితే తప్ప బీసీలకు రిజర్వేషన్లు పెరగవని స్పష్టం చేశారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను సాకుగా చూపి బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదా? అని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ముస్లింలు లేరా? అని నిలదీశారు. కాంగ్రెస్ బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ల పెంపు కోసం గట్టిగా కృషిచేయాలని అన్నారు. బీసీలకు ఏదీ చేయాలన్నా బీఆర్ఎస్‌కే సాధ్యం అని చెప్పారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లులు ఆమోదించుకోవడానికి ఢిల్లీ వెళ్లి పాస్ అయ్యాకే హైదరాబాద్ తిరిగి రావాలన్నారు. ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గరకు పంపగానే కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారని, ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. బీసీలకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపు కోసం ఎందుకు ఆర్డినెన్స్ తేలేదు? ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళితే మేము వస్తాం.. కానీ ఆ పని చేయడం లేదు.. అని అన్నారు.

## నలుగురు అదనపు జడ్జిల నియామకానికి కేంద్రం ఆమోదం

తెలంగాణ హైకోర్టులో నలుగురు కొత్త అదనపు జడ్జి ల నియామకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను సోమవారం కేంద్రం ఆమోదించింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ ప్రమాణం చేయనున్నారు. రాష్ట్ర హైకోర్టులో 42 మంది జడ్జిలు ఉండాలి. ప్రస్తుతం 26 మంది ఉన్నారు. కొత్తగా నలుగురిని నియామకంతో ఈ సంఖ్య 30కి చేరనుంది. అలాగే ఏపీ సహా మరో నాలుగు రాష్ట్రాల హైకోర్టులకూ న్యాయమూర్తుల నియామకానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది.

# ‘చినార్ కోర్’ ధైర్యసాహసాలు నిరుపమానం: లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్




జమ్మూకశ్మీర్‌లో సోమవారం జరిగిన ‘ఆపరేషన్ మహాదేవ్’లో శౌర్య పరాక్రమాలు ప్రదర్శించిన చినార్ కోర్ (మిలటరీ యూనిట్)ను డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అభినందించారు. ఉగ్రవాదులను తుదముట్టించేందుకు ప్రాణాలకు తెగించిన వారి పోరాట పటిమ నిరుపమానమన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. శ్రీనగర్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమైన సంగతి తెలిసిందే. వారిలో పహల్గాం ఉగ్రదాడి వ్యూహకర్త సులేమాన్ షా కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు చేపట్టినప్పుడు భద్రతా బలగాలు ఎదుర్కొనే కఠిన సవాళ్లను ఈ సందర్భంగా రాజీవ్ ఘాయ్ ప్రస్తావించారు. “ కొన్నిసార్లు పరిస్థితులు శత్రువులకు అనుకూలంగా మారుతాయి. అలాగని, వెనకడుగు వేయలేం. ప్రాణాలకు తెగించి పోరాడాల్సి వస్తుంది. ఈ విషయంలో చినార్ కోర్ ధైర్యసాహసాలు అమోఘం. ఉగ్రవాదులను మట్టికరిపిస్తుందని వీళ్లకు వీళ్లే సాటి అని ఎప్పటికి మర్చిపోవద్దు. భారత సైన్యంలోని పరాక్రమయోధులకు సెల్యూట్’’ అంటూ రాసుకొచ్చారు. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజులుగా సైన్యం, పోలీసు బలగాలు గాలింపు కొనసాగించాయి. ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా దళాలు పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దాచిగామ్ అడవుల్లో రెండ్రోజుల క్రితం అనుమానాస్పద కమ్యూనికేషన్లను భద్రతా దళాలు పసిగట్టాయి. దీనికి తోడు.. స్థానిక సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై భద్రతా దళాలకు సమాచారం అందించారు. సోమవారం చాలా బృందాలను సైన్యం ఆ ప్రదేశాలకు తరలించింది. ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందం ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. ముష్కర మూక షాక్ నుంచి కోలుకొనేలోపే శరవేగంగా ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది.

## అడవిలో రూ.35 లక్షల నగదు.. గుర్తించిన పోలీసులు



చాయిబాసా: ఝార్ఖండ్‌లోని ఓ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది భారీగా నగదు గుర్తించారు. సింగ్‌భమ్ జిల్లాలోని నక్సల్ ప్రభావిత కారైకేలా ప్రాంతంలో బంకర్‌లాంటి ఓ నిర్మాణంలో రూ.35లక్షలు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు సీఆర్‌పీఎఫ్, ఝార్ఖండ్ జాగ్వార్, జిల్లా సాయుధ పోలీసులు సారండా అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ చేపట్టగా.. ఆ సమయంలో అనుకోకుండా బంకర్ లాంటి నిర్మాణాన్ని గుర్తించారు. అనంతరం దాన్ని తవ్వి చూడగా రెండు స్టీల్ డబ్బాల్లో రూ.34.99 లక్షల నగదు ఉంది. ఆ మొత్తాన్ని సీజ్ చేసినట్లు ఎస్పీ రాకేశ్ రంజన్ తెలిపారు. వీటిని మావోయిస్టులు దాచి ఉంటారని అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ డబ్బును ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాల కొనుగోలు కోసం ఉంచినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు.

## బహావల్‌పుర్ ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తామని ఎవరైనా ఊహించారా?: జై శంకర్



దిల్లీ: ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక చేశామని విదేశాంగశాఖ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదని ప్రపంచమంతా ముక్తకంఠంతో నినదించిన విషయాన్ని గుర్తు చేశారు. ‘ఆపరేషన్ సిందూర్’పై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆయన మాట్లాడారు. భారత్‌పాక్‌ల మధ్య కాల్పుల విరమణను కుదర్చడంలో ట్రంప్ ప్రమేయాన్ని కొట్టిపారేశారు. ఏప్రిల్ 22 నుంచి జూన్ 17 వరకు ప్రధాని మోదీ, ట్రంప్‌ల మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని స్పష్టం చేశారు. ‘‘ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్‌లోని బహావల్‌పుర్, మురిద్కేలోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేస్తామని ఎవరైనా ఊహించారా?పాక్ ఎదురుదాడులను సమర్థంగా అడ్డుకున్న తర్వాత.. ఆ దేశం దాడులను నిలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాకు ఫోన్లు వచ్చాయి. కానీ.. డీజీఎంవో నుంచి ఈ మేరకు విజ్ఞప్తి రావాలని స్పష్టం చేశాం. పహల్గాం ఉగ్రదాడికి తామే బాధ్యులమని ప్రకటించిన ‘టీఆర్ఎఫ్’ను అమెరికా అంతర్జాతీయ ఉగ్ర సంస్థగా ప్రకటించింది. దీనికి కృషి చేసిన అధికారులకు అభినందనలు. పహల్గాం ఘటనను ఐరాస భద్రతామండలి, క్వాడ్, బ్రిక్స్‌తోపాటు జర్మనీ, ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు ఖండించాయి. ఐరాసలోని 193 దేశాల్లో మూడు మాత్రమే పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉన్నాయి’’ అని జైశంకర్ తెలిపారు. పాక్, చైనాల పరస్పర సహకారం ఇప్పటిది కాదని.. 60 ఏళ్లుగా కొనసాగుతోందన్న అంశాన్ని ఆయన తెలిపారు. చైనాతో వ్యవహరించాల్సిన తీరుపై ప్రతిపక్షాలు ఉపన్యాసాలు ఇస్తున్నాయని.. కానీ, 2జీ, 3జీ సాంకేతికతలను ఆ దేశం నుంచే తీసుకున్నాయని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వ హయాంలోనే పాకిస్థాన్ ఎక్కువ కాలం ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో ఉందన్నారు. ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకో, లేదా రహస్య ఒప్పందాలు చేసుకోవడం కోసమో ఇటీవల చైనాకు వెళ్లలేదని, ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టం చేసేందుకు, ఉద్రిక్తతలను తగ్గించేందుకే వెళ్లినట్లు చెప్పారు.

## పాక్‌కు క్లీన్‌చిట్ ఇస్తున్నారా? : చిదంబరంపై భాజపా ఫైర్



దిల్లీ: ‘ఆపరేషన్ సిందూర్’పై పార్లమెంట్‌లో వాడీవేడి చర్చకు సమయం ఆసన్నమైంది. సోమవారం నుంచి ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుంది. దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పహల్గాం ఉగ్రదాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై భాజపా తీవ్రంగా మండిపడింది. అసలేం జరిగిందంటే.. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. ‘‘పహల్గాం ఉగ్రదాడి తర్వాత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏం చేసిందన్నది బయటపెట్టేందుకు ప్రభుత్వం విముఖత చూపిస్తోంది. ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించారా? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అన్న ప్రశ్నలకు ఇంతవరకు సమాధానం లేదు. వారు దేశీయ ఉగ్రవాదులే కావొచ్చన్న సందేహాలూ ఉన్నాయి. అలాంటప్పుడు పాకిస్థాన్ నుంచి వచ్చారని ఎలా అనుకుంటారు? దానికి ఆధారాలున్నాయా?’’ అని కేంద్రాన్ని ప్రశ్నించారు. అంతేగాక.. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ వైపు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెల్లడించడం లేదని చిదంబరం ఆరోపించారు. ‘‘దీనిపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎందుకు తప్పుబడుతోంది? ప్రధాని మోదీ చాలాచోట్ల దీని గురించి ప్రసంగాలు చేస్తున్నారు. కానీ, పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడాలనుకోవడం లేదు?’’ అని కాంగ్రెస్ నేత దుయ్యబట్టారు. భారత్‌పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటన కూడా తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ కేంద్రాన్ని విమర్శించారు. దీంతో చిదంబరం వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై భాజపా నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ గట్టిగా బదులిచ్చారు. ‘‘పాకిస్థాన్‌కు క్లీన్‌చిట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ మరోసారి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని మన భద్రతా దళాలు తిప్పికొట్టిన ప్రతిసారీ.. కాంగ్రెస్ నేతలు భారత ప్రతిపక్ష నాయకుల్లా కాకుండా ఇస్లామాబాద్ డిఫెన్స్ లాయర్లుగా మాట్లాడుతారు ఎందుకో? దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎలాంటి అస్పష్టత ఉండదు. కానీ, కాంగ్రెస్ అలా ఆలోచించడం లేదు. వారు ఎల్లప్పుడూ శత్రువును రక్షించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు’’ అని చిదంబరంపై మండిపడ్డారు.

## టీసీఎస్‌లో 12వేల ఉద్యోగాల కోతపై.. కేంద్రం నజర్!




దిల్లీ: దేశంలో ప్రఖ్యాత ఐటీ సేవల సంస్థ టీసీఎస్(TCS) భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమవుతున్నట్లు ఆ సంస్థ సీఈవో కె.కృతివాసన్ నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 12 వేలకు పైగా ఉద్యోగాల కోత నిర్ణయంపై కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మొత్తం పరిస్థితిని కేంద్రం నిశితంగా గమనిస్తోందని, టెక్ కంపెనీతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఉపాధిలో వృద్ధి కేంద్ర ప్రభుత్వ కీలక ప్రాధాన్యంగా ఉందని, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం(ELI) వంటి కార్యక్రమాలతో ఉద్యోగావకాశాలను ఎలా పెంచవచ్చనే అంశంపైనా దృష్టి సారించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో, నైపుణ్య శిక్షణ, పునఃనైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను ఐటీ మంత్రిత్వశాఖ గమనిస్తోందని, టెక్ సంస్థ టీసీఎస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను గుర్తించేందుకు లోతుగా అధ్యయనం చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526)లో 12,261 మంది ఉద్యోగులను అంతర్జాతీయంగా తొలగించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ వెల్లడించారు. అంతర్జాతీయ అనిశ్చితులు, కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ మార్పుల కారణంగానే ఈ తొలగింపులు చేయాల్సి వస్తున్నట్లు తెలిపారు. ‘భవిష్యత్తు కోసం సిద్ధమయ్యే ప్రయాణంలో సంస్థ ఉంది. ఇందుకోసం సిబ్బందికి నూతన సాంకేతికతల్లో శిక్షణ ఇస్తున్నాం. ప్రత్యామ్నాయం కల్పించలేని పరిస్థితుల్లోనే కొంత మందిని తొలగించాలని నిర్ణయించాం. 6,13,069 మంది ఉద్యోగుల్లో వీరు 2 శాతానికి సమానం. మధ్య, సీనియర్ స్థాయి మేనేజర్లపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది’ అని ఒక అధికార ప్రకటనలో టీసీఎస్ పేర్కొంది.

## పాక్ పన్నాగాలను సాగనివ్వకూడదు: కాంగ్రెస్



దిల్లీ: పాక్ కుట్రలను సాగనివ్వకూడదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలు ఉన్నాయని అయితే ప్రభుత్వం వీటికి సమాధానం చెప్పాలని కోరారు. ఆపరేషన్ సిందూర్‌పై రాజ్‌నాథ్ అనేక విషయాలు చెప్పారన్న ఆయన.. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో చెప్పలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. “ పహల్గాంకు ఉగ్రవాదులు వచ్చి ఎలా దాడి చేయగలిగారో రాజ్‌నాథ్ చెప్పలేదు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు మేం తప్పకుండా కొన్ని ప్రశ్నలు అడుగుతాం. ప్రభుత్వం వాటికి కచ్చితంగా సమాధానం చెప్పాలి. భారతీయులు ఏకతాటిపై ఉండి పాకిస్థాన్ దురుద్దేశాలను సాగనివ్వకూడదు. ఉగ్రవాదులు పారిపోయేలా మనం చేశామా? లేదా? అన్నది చెప్పాలి. ఉగ్రదాడిలో చనిపోయిన వ్యక్తి భార్య తన ఆవేదన వెళ్లగక్కారు. తన భర్త మృతదేహంపై రాజకీయాలు కోరుకోవట్లేదని ఆమె చెప్పారు. మన సమాజం విభేదాలతో విచ్ఛిన్నం కావాలని పాక్ కోరుకుంటోంది. ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని రాహుల్ గాంధీ కూడా చెప్పారు. పాకిస్థాన్‌కు మాత్రం భారత్ తరఫున గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోయి 100 రోజులు గడిచింది. ఇప్పటివరకు దాడికి కారకులను ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. మారణకాండకు పాల్పడిన తర్వాత ఉగ్రవాదులు కొందరి సహకారంతో పరారయ్యారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చిన వారి గురించి సర్కారు వద్ద జవాబు లేదు. శాటిలైట్ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ ఇంత ఉన్నా ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారు. ఆర్టికల్ 370 ఎత్తివేసిన తర్వాత జమ్ముకశ్మీర్ సురక్షితంగా మారిందన్నారు. ప్రభుత్వ హామీతో జమ్ముకశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి మొదలైంది. అంతలోగా ఈ దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరం.’’ అని గొగోయ్ అన్నారు.

## ఆపరేషన్ సిందూర్.. 100కి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ: పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌ను వణికించిన ‘ఆపరేషన్ సిందూర్’పై పార్లమెంటులో వాడీవేడి చర్చ మొదలైంది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామన్నారు. ‘‘మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు. సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి అభినందనలు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌లోని మిసైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది. శత్రువుల దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా సైనికులు దాడులు జరిపారు. ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. భారత దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం.. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడమే మా లక్ష్యం. యుద్ధం మా లక్ష్యం కాదు.. ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా విధానం.

### కాళ్ల బేరానికి వచ్చిన పాక్

మనం చేసిన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మన త్రివిధ దళాలను తట్టుకోలేక పాక్ డీజీఎంవో వెంటనే మనకు ఫోన్ చేశారు. మాతృభూమి రక్షణలో మన సైనికుల వీరత్వం కనిపిస్తోంది. భుజ్, ఉధంపూర్ స్థావరాలకు వెళ్లి మన సైనికుల సత్తా ప్రత్యక్షంగా చూశా. సైనిక సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు.

## ఏ గుర్తింపు కార్డునైనా ఫోర్జరీ చేస్తారు కదా?..ఈసీకి సుప్రీం ప్రశ్న



బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆమోదయోగ్యమైన గుర్తింపు పత్రాల జాబితా నుంచి ఆధార్ ను మినహాయించాలనే అంశంపై వివాదం కొనసాతున్న విషయం తెలిసిందే. వెరిఫికేషన్ కోసం పరిశీలించాలనుకుంటున్న 11 పత్రాల్లో ఆధార్, ఓటర్ ఐడీ కార్డులను చేర్చకపోవడంపై పలువురు సుప్రీంను ఆశ్రయించారు. బిహార్ ఓటర్ల జాబితా ‘ప్రత్యేక ముమ్మర సవరణ’ (ఎస్ఐఆర్) పై విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఆధార్‌ను గుర్తింపుకార్డుగా పరిగణించకపోవడంపై ఎన్నికల కమిషన్‌ప్రశ్నించింది. ఆధార్‌ను ఓటరు జాబితా గుర్తింపు కోసం ఎందుకు పరిగణించడం లేదని.. ఏ గుర్తింపు కార్డునైనా ఫోర్జరీ చేస్తారు కదా? అని వ్యాఖ్యానించింది. విచారణలో భాగంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. దేశ పౌరసత్వానికి ఆధార్ రుజువు కాదన్నారు. దేశంలో నకిలీ రేషన్, ఆధార్ కార్డులు సమస్యగా మారాయన్నారు. ఆధార్ కార్డులను ఫోర్జరీ చేస్తుండడం వల్ల కేవలం ఆధార్‌ను పరిగణలోకి తీసుకోవడంపై యోచిస్తున్నట్లు తెలిపారు. అయితే, వెరిఫికేషన్ కోసం ఆధార్‌ను గుర్తింపు రుజువుగా సమర్పించవచ్చని.. దీనిపై ఇప్పటికే రిజిస్ట్రేషన్ ఫారమ్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. దీనిపై స్పందిస్తూ..సుప్రీం పై వ్యాఖ్యలు చేసింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సూచించింది. ఒకవేళ వాటిని పరిగణనలోకి తీసుకోకపోతే అందుకు గల కారణాలను తెలియజేయాలని స్పష్టం చేసింది.

# ప్రతికూల సెంటిమెంట్... నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

**భారత్-అమెరికా ఒప్పందంలో జాప్యం**

**ఎఫ్ఐఐ నిధుల ఉపసంహరణ**

**572 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్**

**156 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ**



**ముంబై:** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిధుల ఉపసంహరణ నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్ సోమవారం నష్టాల్లోనే ముగిసింది. దేశీయ మార్కెట్లలో ప్రతికూల సెంటిమెంట్ స్పష్టంగా కనిపించింది.

సెన్సెక్స్ 572.07 పాయింట్లు లేదా 0.70 శాతం తగ్గి 80,891.02 వద్ద ముగిసింది. గత ట్రేడింగ్ రోజు 81,463.09 వద్ద ముగిసిన సెన్సెక్స్, ఈరోజు 81,299.97 వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. భారీ షేర్లలో, ముఖ్యంగా ఐటీ రంగంలో అమ్మకాల ఒత్తిడితో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి 80,776.44 వరకు పడిపోయింది. నిఫ్టీ 156.10 పాయింట్లు లేదా 0.63 శాతం తగ్గి 24,680.90 వద్ద స్థిరపడింది.

జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ మాట్లాడుతూ, "తొలి త్రైమాసిక ఆదాయాల నిరాశాజనక పనితీరు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం, మరియు ఎఫ్ఐఐ నిధుల ఉపసంహరణ దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి" అని పేర్కొన్నారు. అయితే, అమెరికా-యూరోపియన్ యూనియన్ వాణిజ్య పరిణామాలు ఊహించిన దానికంటే తక్కువ ఆందోళనకరంగా ఉండటంతో ప్రపంచ మార్కెట్లు సానుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

రాబోయే రోజుల్లో ఫెడ్, బ్యాంక్ ఆఫ్ జపాన్ ద్రవ్య విధాన నిర్ణయాలు, అలాగే దేశీయ త్రైమాసిక ఆదాయాల గమనం మార్కెట్ దిశను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

**టాప్ లూజర్స్, గెయినర్స్:** సెన్సెక్స్ షేర్లలో కోటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, భారతి ఎయిర్ టెల్, టైటాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఎస్బీఐ, టాటా స్టీల్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా నష్టపోయాయి. అయితే, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ లాభాలతో ముగిశాయి.

ఇతర సూచీలు కూడా అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. నిఫ్టీ-100 157 పాయింట్లు (0.62 శాతం), నిఫ్టీ మిడ్‌క్యాప్-100 490 పాయింట్లు (0.84 శాతం), మరియు నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 229 పాయింట్లు (1.26 శాతం) పడిపోయాయి.

రంగాల వారీ సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్ నిఫ్టీ 444 పాయింట్లు, నిఫ్టీ ఫిన్ సర్వీస్ 192 పాయింట్లు, నిఫ్టీ ఐటీ 253 పాయింట్లు, మరియు నిఫ్టీ ఆటో 88 పాయింట్లు పతనమయ్యాయి. మూలధన మార్కెట్లలో బలహీనత కారణంగా రూపాయి 0.10 శాతం పతనమై డాలరుతో రూ. 86.65 వద్ద ట్రేడయ్యింది.

# టెకీల గుండెల్లో ఏఐ గుబులు..

**పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ సహా టెక్ సంస్థలు**




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి.

## టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!

కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు.

## మైక్రోసాఫ్ట్‌లో 9 వేల మందికి ఉద్వాసన

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు, గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి.

కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

## ఇంటెల్‌లో 20 శాతం కోత

మరోవైపు, ఈ ఏడాది సుమారు 25 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ ఇటీవల ప్రకటించింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్స్‌కు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్-బు టాన్ పేర్కొన్నారు.

# భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా దివ్య..

**ప్రశంసించిన చెస్ దిగ్గజం**

**ఫిడే మహిళల చెస్ వరల్డ్‌కప్..**

**చాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్**



**జార్జియా:** భారత చెస్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ రికార్డు సృష్టించింది. రెండు రోజులుగా ఉత్కంఠ రేపుతున్న ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. రెండుసార్లు వరల్డ్ విన్నర్ కోనేరు హంపిని ఓడించి విజేతగా నిలిచిందీ యవకెరటం. భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా హెూదాను సొంతం చేసుకుంది దివ్య. అంతేకాదు వచ్చే ఏడాది టోర్నీకి అర్హత కూడా సాధించింది.

జార్జియా వేదికగా జరిగిన ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్లో హంపి, దివ్య హెూరాహెూరీగా తలపడ్డారు. తనకంటే సీనియర్ అయిన తెలుగు తేజానికి 19 ఏళ్ల దివ్య గట్టి పోటీనిచ్చింది. ఈ మెగా టోర్నీ ఫైనల్లో తొలి రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించారిద్దరూ. దాంతో, టై బ్రేకర్ అనివార్యమైంది. ఈ రౌండ్‌లో వ్యూహాత్మక ఆటతో హంపిని మట్టికరిపించి టైటిల్ ఎగరేసుకుపోయింది దివ్య. ట్రోఫీతో పాటు రూ.43 లక్షల నగదు బహుమతి గెలుచుకుంది మహరాష్ట్ర ప్లేయర్. రన్నరప్ హంపి రూ.26 లక్షలు అందుకుంది.

'భారత చెస్‌లో ఇది చరిత్రాత్మకమైన రోజు. మన దేశం నుంచి మరొక గ్రాండ్‌మాస్టర్ పుట్టుకొచ్చింది. ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో విజయం దివ్య ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేయనుంది. ఈ అద్భుత క్షణాలను ఆమెకు జీవితాంతం గుర్తుంటాయి. ఈ విక్టరీ దివ్యను భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుంది' అని ఐదుసార్లు ఛాంపియన్ ఆనంద్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఫిడే మహిళల వరల్డ్‌కప్ ఫైనల్లో దివ్య దేశ్‌ముఖ్ సంచలనం సృష్టించింది. ఫిడే వరల్డ్ కప్ గెలిచిన తొలి భారతీయ మహిళగా నిలిచింది. ఫైనల్లో కోనేరు హంపిపై ఆ యువ క్రీడాకారిణి విజయం సాధించింది. బ్లాక్ పీస్‌లతో ఆడిన దివ్య..అద్భుతమైన రీతిలో తోటి భారతీయురాలు హంపిని ఓడించింది. హంపి ఘోర తప్పిదం చేసినట్లు విశ్వనాథన్ ఆందన్ తెలిపారు. 54వ మూవ్‌లో ఎఫ్ పాన్‌ను హంపి మూవ్ చేసిందని, దీని వల్ల దివ్య ఆ టైంలో తన పాన్‌ను ఫ్రీ స్పేస్‌లోకి తీసుకెళ్లిందన్నారు. ఇది దివ్యకు బాగా అడ్వాంటేజ్ అయినట్లు ఆయన తెలిపారు.



దివ్య దేశ్‌ముఖ్ వయసు 19 ఏళ్లు. ఈ గెలుపుతో ఫిడే వరల్డ్‌కప్‌తో పాటు ఆమెకు గ్రాండ్‌మాస్టర్ టైటిల్ కూడా వచ్చేసింది. ఫిడే కప్‌ను గెలిచిన ఆనందంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నది. హంపితో జరిగిన ఫైనల్ చాలా థ్రిల్లింగ్‌గా సాగింది. హంపిని ఓడించిన దివ్య ఇప్పుడు చెస్ వరల్డ్‌లో సెన్సేషనల్ స్టార్ అయ్యారు. భారతీయ చెస్ క్రీడారంగంలో కొత్త తార అవతరించినట్లు అయ్యింది.

విక్టరీ తర్వాత దివ్య మాట్లాడుతూ.. దీన్ని అర్థం చేసుకోవడానికి తనకు టైం పడుతుందని, ఈ విక్టరీ ద్వారా తనకు గ్రాండ్‌మాస్టర్ టైటిల్ రావడం అదృష్టమని, ఈ టోర్నమెంట్‌కు ముందు తనకు ఎటువంటి గుర్తింపు లేదని, ఈ విక్టరీ చాలా విశేషమైందని, మునుముందు ఇంకా ఎంతో సాధించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ గెలిచిన 88వ భారత చెస్ ప్లేయర్ అయ్యింది దివ్య.

# ఇంగ్లండ్ స్క్వాడ్‌లో కొత్త పేస్ అస్త్రం

**మాంచెస్టర్:** మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డు మైదానంలో భారత మిడిలార్డర్ అసమాన పోరాటంతో సిరీస్ పట్టేసే అవకాశం చేజార్చుకుంది స్టోక్స్ బృందం. ఊహించని డ్రాతో షాక్‌కు గురైన ఇంగ్లండ్ వ్యూహం మార్చాలనుకుంటోంది. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో ఆఖరిదైన ఐదో టెస్టు కోసం ఆతిథ్య జట్టు ఆరో పేసర్‌ను తీసుకుంది. బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఉపయోగపడే జేమీ ఓవర్టన్‌ను స్క్వాడ్‌లోకి చేర్చుకుంది.

ఇప్పటికే ఇంగ్లండ్ పేస్ దళంలోని అట్కిన్సన్, జోష టంగ్ బెంచ్ మీద ఉండగా.. ఓవల్ మ్యాచ్‌లో ఎవరిని పక్కన పెడతారనేది తెలియాల్సి ఉంది. బ్యాటుతో కీలక రన్స్ చేసే కార్సేను తప్పించే సాహసం ఇంగ్లండ్ చేయకపోవచ్చు. మూడేళ్ల తర్వాత పునరాగమనం చేసిన ఆర్చర్, మోకాలి గాయం నుంచికోలుకుని అద్భుతంగా రాణిస్తున్న వోక్స్ తుది జట్టులో ఉండే అవకాశముంది. బౌలింగ్ పిచ్ అయితే.. నలుగురు పేసర్లతో ఆడితే ఓవర్టన్‌కు అవకాశం దక్కే వీలుంది. ఎందుకంటే స్టోక్స్ ఐదో రోజు ఇబ్బంది పడుతూనే బౌలింగ్ చేశాడు. కాబట్టి ఓవల్‌లో ఓవర్టన్ తుది జట్టులో ఉండడం ఖాయమనిపిస్తోంది.

**ఇంగ్లండ్ స్క్వాడ్ :** జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), జోష్ టంగ్ క్రిస్ వోక్స్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, లియామ్ డాసన్, జేమీ ఓవర్టన్.



**ఆ నలుగురు.. ఐదు సెషన్లు**

తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 358కే ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. అనంతరం 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక మ్యాచ్ మనదే అని ఉత్సాహంతో గిల్ సేనను ఆలౌట్ చేయాలనుకున్న ఇంగ్లండ్ బౌలర్ల ఎత్తులు ఫలించలేదు. నలుగురంటే నలుగురే ఐదు సెషన్లు క్రీజులో నిలిచి స్టోక్స్ సేనుకు ముచ్చెమటలు పట్టించి చిరస్మరణీయ డ్రాతో జట్టును గట్టెక్కించారు.

నాలుగో రోజు ఆఖరి సెషన్ నుంచి.. ఐదో రోజు తొలి సెషన్‌లో కాసేపటి వరకూ శుభ్‌మన్ గిల్(103), కేఎల్ రాహుల్(90)లు అద్భుత పోరాంటతో ఆశలు రేపారు. లంచ్ లోపే ఈ ఇద్దరూ ఔటైనా.. రవీంద్ర జడేజా(107 నాటౌట్), వాషింగ్టన్ సుందర్(101 నాటౌట్)లు పట్టువదలని విక్రమార్కుల్లా పోరాడారు. కాస్త కూడా అవకాశమివ్వకుండా ఇంగ్లండ్ బౌలర్లను అలసిసొలసిపోయేలా చేశారు. ఐదో వికెట్‌కు అజేయంగా 203 రన్స్ జోడించి అసాధ్యమనుకున్న డ్రాను సుసాధ్యం చేసి చూపించారు.

# కొత్త కోచ్ రేసులో ముగ్గురు..

**న్యూఢిల్లీ:** భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు కొత్త కోచ్ ఎవరనేది త్వరలోనే తేలిపోనుంది. హెడ్‌కోచ్ మనోలో మర్కెజ్‌పై వేటు అనంతరం ఏర్పడిన అనిశ్చితికి ఆగస్టు 1న తెరదించనుంది ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య. ఇప్పటికే ముగ్గురిని షార్ట్ లిస్ట చేసిన ఏఐఎఫ్ఎఫ్ వీళ్లలో ఒకరి పేరును ఆగస్ట్ 1న వెల్లడించనుంది. అయితే.. జాబితాలోని త్రయంలో మాజీ ఆటగాడైన ఖలీద్ జమిల్ కోచ్ పదవి రేసులో అందరికంటే ముందున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. 'ఆగస్టు 1న ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం కానుంది. బ్లూ టైగర్స్‌కు తదుపరి కోచ్ ఎవరు? అనే అంశనే ప్రధాన ఎజెండాగా ఈ మీటింగ్ జరుగనుంది. ఇప్పటికే ఆశావహులు తమ వివరాలను పంపించారు. వీళ్లలో ముగ్గురిని తుది జాబితాకు ఎంపిక చేశాం. అదే రోజున కొత్త కోచ్ పేరును వెల్లడిస్తాం' అని ఏఐఎఫ్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. షార్ట్ లిస్ట్‌లోని స్టెఫాన్ టర్కోవిక్, మాజీ కోచ్ స్టీఫెన్ కాన్స్టాంటినే నుంచి జమిల్‌కు పోటీ ఎదురయ్యే అవకాశముంది.



**కోచ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు**

మిడ్‌ఫీల్డర్ అయిన జమిల్ ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్‌కు కోచ్‌గా సేవలందిస్తున్నాడు. అతడు వరుసగా రెండు పర్యాయాలు 2023-24లో, 2024-25లో 'ఏఐఎఫ్ఎఫ్ కోచ్ ఆఫ్ ది ఇయర్' అవార్డులు అందుకున్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత జట్టును మునపటిలా తీర్చిదిద్దగల సమర్థుడు జమాల్ అని ఏఐఎఫ్ఎఫ్ అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ భారత జట్టుకు కోచింగ్ బాధ్యతలు అప్పగిస్తే జమాల్ తక్షణమే విధుల్లో చేరనున్నాడు. వచ్చే సెప్టెంబర్‌లో భారత జట్టు ఫిఫా ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 9, 14న సింగపూర్‌తో స్వదేశంలో ఏఎఫ్‌సీ ఆసియా కప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో తలపడనుంది.

# పంత్ స్థానంలో తమిళ తంబీ..

**న్యూఢిల్లీ:** అండరన్స్-టెండూల్కర్ ట్రోఫీలో చివరి టెస్టు రిషభ్ పంత్ దూరమయ్యాడు. మాంచెస్టర్ టెస్టులో కుడి పాదం వేలికి గాయంతో ఇబ్బంది పడిన భారత వైస్ కెప్టెన్ ఓవల్ టెస్టుకు అందుబాటులో ఉండడని బీసీసీఐ తెలిపింది. అతడి స్థానంలో వికెట్ కీపర్ జగదీశన్ ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. ప్రస్తుతం పంత్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఈ చిచ్చరపిడుగు త్వరగా కోలుకోవాలని బీసీసీఐతో పాటు అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య జూలై 31న ఐదో టెస్టు మొదలవ్వనుంది.

మాంచెస్టర్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్.. శార్దూల్ ఠాకూర్ ఔటయ్యాక కుంటుతూనే క్రీజులోకి వచ్చాడు. 37 పరుగులతో ఎంటరైన అతడు అర్ధ శతకంతో జట్టును ఆదుకున్నాడు. అయితే.. స్కానింగ్ పరీక్షలో అతడి కుడి పాదం వేలు ఎముక విరిగినట్టు తేలడంతో వైద్యులు విశ్రాంతి అవసరమని సూచించారు.

సో.. పంత్ ఓవల్ టెస్టుకు దూరం అయ్యాడు. జగదీశన్ విషయానికొస్తే.. తమిళనాడుకు చెందిన ఈ యంగ్‌స్టర్ దేశవాళీలో నిలకడగా ఆడుతున్నాడు. ఈమధ్యే తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో సూపర్ ఫిఫ్టీ బాదిన జగదీశన్ సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. ఇక గాయం కారణంగా నాలుగో టెస్టు ఆడని ఆకాశ్ దీప్ కోలుకున్నాడు. కాబట్టి.. ఐదో టెస్టులో బుమ్రాను ఆడిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.





భారత స్క్వాడ్ (ఐదో టెస్టు కోసం) : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్ధూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, అన్షుల్ కంభోజ్, అర్ష్‌దీప్ సింగ్, ఎన్.జగదీశన్(వికెట్ కీపర్).

మాంచెస్టర్ టెస్టులో ఓటమి తప్పదనుకున్న వేళ భారత జట్టు అపూర్వ పోరాటంతో ఔరా అనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా.. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌ల అద్భుత పోరాటంతో సిరీస్ సమం చేసింది. ఐదు సెషన్ల పాటు ఇంగ్లండ్ బౌలర్లను అలసిసొలసేలా చేశారు ఈ నలుగురు . ఓల్డ్ ట్రఫోర్డ్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ స్టోక్స్ సేన ఆశలపై నీళ్లు చల్లారు. దాంతో.. చివరి టెస్టులో విజయంతో సిరీస్ పట్టేయాలని గిల్ సేన పట్టుదలతో ఉంది.

# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు



**టాకీస్:** దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

**టాకీస్:** మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షుప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.



**టాకీస్:** సోషల్ మీడియాలో భారీగా నెగెటివిటీ ఎదుర్కొనే సెలబ్రెటీల్లో అనసూయ భరద్వాజ్ ఒకరు. అనసూయ ఒక ఫొటో పెట్టినా, వీడియో పెట్టినా లేదా ఏదైనా విషయం గురించి తన అభిప్రాయం చెప్పినా భారీగా ట్రోల్స్, నెగెటివ్ కామెంట్లు వస్తుంటాయి. అయితే వీటిపై అనసూయ కూడా అదే రేంజ్‌లో రియాక్ట్ అవుతూ ఉంటుంది. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండపై ఇండైరెక్ట్‌గా అనసూయ అప్పట్లో చేసిన పోస్టులు, ట్వీట్లు వివాదాస్పదమయ్యాయి. దీంతో రౌడీ ఫ్యాన్స్ అనసూయని గట్టిగా ట్రోల్ చేశారు. ఇక తాజాగా ఈ నెగెటివిటీపై రియాక్ట్ అవుతూ అనసూయ చేసిన ఓ కామెంట్ కూడా ట్రోల్

# 30 లక్షల మందిని బ్లాక్ చేశా..

## నటి అనసూయ హాట్ కామెంట్స్

అవుతుంది.

సోషల్ మీడియాలో తనపై అసభ్యంగా మాట్లాడిన వారిని ఇప్పటివరకు 30 లక్షల మందిని బ్లాక్ చేసి పడేశానని నటి అనసూయ హాట్ కామెంట్స్ చేసింది. ఓ మీడియా చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే, ఎవ్వరైనా సరే వాళ్లని బ్లాక్ చేస్తానని కుండబద్దలు కొట్టింది. చాలాసార్లు నెగెటివ్ కామెంట్స్ భరించలేక పోయేదాన్ని అని, కొన్నిటికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చినప్పటికీ, కొంతమందిని భరించలేకపోయానని చెప్పుకొచ్చింది. అలాంటివాళ్లు తన ప్రపంచంలో లేకపోయినా పెద్దగా పోయేదేమీ లేదని బ్లాక్ చేశానని వెల్లడించింది. అయితే నెటిజన్స్ ఎప్పటిలాగే అనసూయను ఈ కామెంట్స్ పై కూడా ట్రోల్స్ చేస్తున్నారు.



# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు

**టాకీస్:** దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.






# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమా ను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తు న్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచా రం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలై న ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.

# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

**టాకీస్:** సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.